ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 09 నవంబరు, 2025 | పేజీలు : 06

## 'సలాం జనగాం' పుస్తకావిష్కరణ



మెయిన్‌లో

## నేడు అవోపా ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా అవోపా ఆధ్వర్యంలో ఈనెల 9న ఆదివారం ఉదయము 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రముఖ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరము నిర్వహించబడునని అవోపా జిల్లా అధ్యక్షుడు డి. ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య సేవలు కావలసినవారు సద్వినియోగం చేసుకోగలరని, ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గుండే వైద్య నిపుణులు,జనరల్ ఫిజిషియన్, ఎముకల, కీళ్ల స్పెషలిస్ట్,దంత వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇందులో బిపి, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునని, కావలసిన వారికి మందులు ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. అదేవిధంగా ఈ రోజుల్లో సమాజమంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సిపిఆర్ అనే గుండె మసాజ్ (హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనము) కు సంబంధించిన అవగాహన సదస్సుకలదని, అతి ముఖ్యమైన కార్యక్రమం కావున అందరూ తప్పకుండా వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాలేజీ యాజమాన్యాల తాట తీస్తారా?



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ సందర్శన

మెయిన్‌లో

### ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో

## గుడికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అవరనలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల కుల సంఘం నాయకులు,వివిధ పార్టీల నాయకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.ముదిరాజ్‌కుల సంఘం నాయకులు మాట్లాడుతూ పెద్దమ్మ గుడి నిర్మించడం అభినందనీయమని దీనికి సహాకరిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ సంఘం ప్రదాన కార్యదర్శి వేముల రాజమొగిలి,సొసైటీ ఉపాద్యోఉడు కృస్నస్వామి,సంఘం అధ్యక్షుడు ఓలపు రాజబాబు,నాయిని ఎనివాస్,జోడు శ్రీనివాస్,జియ్యారి మల్లేష్,బల్ల సమ్మయ్య,సిరిసిల్ల నరేష్,బొంతల సంతోష్,జోడు సత్యనారాయన,అట్టెం పోచయ్య,గాడిచర్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /బచ్చన్నపేట:** జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుఖాయమని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, బచ్చన్నపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లగోని పుష్పబాలకిషన్ గౌడ్ అన్నారు. నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం నియోజకవర్గ కాంగ్రెస్, సీపీఐ నాయకులు యూసుఫ్‌గూడ ఏరియాలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుని అప్పులపాలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. జూబ్లిహిల్స్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్, సీపీఐ నాయకులు వేణుగౌడ్,భూమయ్య,

## జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం



# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గో పూజ మహోత్సవం

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్ట ణంలోని శివాంజనేయ స్వామి దేవాలయంలో గోమాత పూజను ఆలయ అర్చకులు సాయి శర్మ శని వారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చ కులు సాయి శర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, గో సంస్కృతి యొక్క స్వరూపం, వివిధ పండుగలలో, గోవులను స్మరించుకుంటాము, పూజిస్తామన్నారు. గోవుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తామని, హిందువు లందరం గో మాత ను ముక్కోటి దేవతల నిలయంగా పూజిస్తామన్నారు. అని తెలియచేసారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మాట్లా డుతూ గో రక్షణ ప్రతి హిందువు బాధ్యత, గోవులో చాలా సానుకూల శక్తి ఉందని శాస్త్రీయ పరిశోధనలో తేలింది. ఆవు వెనుక వెన్నెముకలో ఉండే సూర్యకేతు నాడి హానికరమైన రేడియేషన్‌ను అడ్డుకోవడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతుందన్నారు. ఈ సూర్యకేతువు నాడి సర్వ రోగాలను నశింపజేస్తుంది, సర్వ విషనాశకము, ఆవు పేడ న్యూక్లియర్ రేడియేష న్‌ను నాశనం చేస్తుందన్నారు. ఆవు పేడ ఆల్ఫా, బీటా, గామా కిరణాలను గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. సూర్యకేతువు నాడి సూర్యకిరణాల నుండి వెలువడే శక్తిని గ్రహిస్తుందని, అది బంగారంగా ఉత్పత్తి అవుతుందని, ఆ బంగారం నేరుగా ఆవు పాలు, మూత్రంలో చేరుతుంది. అందుకే ఆవు పాలు, మూత్రం లేత పసుపు రంగులో ఉంటాయన్నారు. ఈ పసుపు రంగు కెరోటిన్ మూలకం వల్ల వస్తుంది, ఇది క్యాన్సర్, ఇతర వ్యాధులను నివారిస్తుందన్నారు. ఈ బంగారం ఆవు పేడ ద్వారా పొలాలకు వెళ్తుంది అందుకే గోమయే వసతే లక్ష్మి అంటారు. ఆవు పేడను కాల్చడం వల్ల క్రిములు, దోమలు నశిస్తాయి ఆవు నెయ్యితో హవాన్‌పై రష్యాలో శాస్త్రీయ ప్రయోగాలు జరిగాయి. ఒక తులం (10 గ్రాములు) ఆవు నెయ్యితో యజ్ఞం చేయడం ద్వారా ఒక టన్ను ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని, గోవు ఆధారిత వ్యవసాయం (సేంద్రీయ వ్యవసాయం) ఉపాధి యోగ్యమైనది, ఆర్థికంగా బలో పేతం చేసేది, ఆరోగ్యాన్ని ప్రోత్సహించేదని, పర్యావ రణ పరిరక్షణి ఒక గ్రాము దేశవాళి ఆవు పేడలో కనీసం 300 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందన్నారు. ఈ బాక్టీరియం పొలాల్లోని అనేక సూక్ష్మ క్రిములను చంపడం ద్వారా నేలను సారవంతం చేస్తుందన్నారు. భారతీయ ఆవు పేడతో తయారైన ఎరువు వ్యవసాయా నికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరు గో రక్షణ, గో సేవ చేస్తూ మన సంస్కృతిని మన మనుగడని కాపడడం కోసం పాటు పడాలన్నారు. గో హత్య నిర్మూలనకై ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరి షత్ నర్సంపేట అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, కార్య దర్శి శ్రీధర్, ఉపాధ్యక్షులు వీరన్న, సహ కార్యదర్శి రాజేందర్, సేవ ప్రముఖ్ రవి, బజరంగ్ దళ్ కన్వీనర్ చరణ్, రాము, ఐలోని, రాందాస్, రాంచంధర్, శ్రవణ్, రవితేజ, విశ్వ, సాయిరాజ్, తదితర పాల్గొన్నారు.



# ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/హసన్‌పర్తి : వర్ధన్నపేట నియోజకవర్గం హసుమ కొండ మండలం రెండవ డివిజన్ గుండ్ల సింగారంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా పేల్చి కేక్ కట్ చేసి పలువురు నాయకులకు, అభిమానులకు స్వీట్స్ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా నాయ కులు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేం దుకు దేవుడు ఆయురారోగ్యాలతో సంతోషంగా తన కుటుంబానికి తనకు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో హన్మకొండ మండల పార్టీ అధ్యక్షులు మాదాసి అజయ్, వర్ధన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జి పుట్ట తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు గాద రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ యూత్, కాంగ్రెస్ నాయకులు మాదాసి దయా కర్,రేణిగుంట్ల రాజేష్, ములుగు వంశీ,మనోజ్, బండారి ప్రభాకర్, నమిండ్ల వెంకట్,కడిపి జీవన్, కాంగ్రెస్ మహిళారాలు సునీత,సరిత సుజాత, సోనీ,రజిత, శారదా, నాయకురాలు పాల్గొన్నారు.

జఫర్‌గడ్‌లో..



మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్‌ఘనపూర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాటికాయల రాజేందర్ హాజరై కేక్‌కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు సారంగం, అనిల్, మాజీ ఎంపీటీసీ యాకన్న, శంకర్, ఎల్లయ్య, రాజు, లచ్చిరాం నాయక్, వెంకట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో...



కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆదే శాల మేరకు సిఎం రేవంత్ రెడ్డి 57వ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు శనిగరపు రమేష్ మాట్లాడుతూ.... జడ్పీటిసి స్థాయి నుండి 17 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షాల నుండి ఎదు రైన ఎన్నో అనుభవాలను, ఎన్నో దిక్కారాలను ఎదిరించి సిఎం స్థాయి వరకు ఎదిగిన జననేత రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, డా. మౌటం కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ పోడేటి బిక్షపతి, బొల్లం రాజిరెడ్డి, పరుశరాములు, గూడెపు మొగిలయ్య, కనకరత్నం, చేరిపల్లి రాంచందర్, దర్మూల శ్రీకాంత్, ఆడెపు శ్రీకాంత్, పైసా శరత్, చేరాల రోహిత్, గాలిబ్ నవీన్, మొగిలిచర్ల శ్రీనివాస్, పుల్ల శోభన్, పుల్ల సుభాష్, రామస్వామి, నాగరాజు, పంగిడిపల్లి యుగేందర్, పాక చంద్రమౌళి, శనిగరపు రోహిత్, పుల్ల సునీల్, సారంగపాణి, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో వరద నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాపక్షం / జనగామ: జనగామ పట్టణం నందు పక్కా ప్రణాళికతో వరద నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ డిమాండ్ చేశారు. శని వారం జనగామలో పట్టణంలో జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. జనగామ పట్టణంలో వరద సమస్య తీవ్రంగా ఉందని, నీరు బయటకు వెళ్లకపోవడంతో జనం ఇబ్బంది పడుతున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వ యించకపోవడం, పాలకవర్గం లేకపోవడం కూడా ఇందుకు కారణమన్నారు. పాలకవర్గం లేకపోవడంతో అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వరద సమస్యను తీర్చితేనే జనగామ పట్టణ ప్రజలు క్షేమంగా ఉంటారని, లేనిచో ఇళ్ల లోకి నీరు చేరి దోమలు, ఈగల మోతతో ఇబ్బం దులు పడాల్సి వస్తుందన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల సమస్యలను సైతం పరిష్కరించా లని, విద్యా, వైద్యాన్ని అందించాలన్నారు. వరద సమస్యను తీర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా అధ్యక్షులు మోకు కనకారెడ్డి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, బూడిద గోపి, బాల్నె వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, బొట్ల శ్రావన్, మంగ బీరయ్య పాల్గొన్నారు.

## చక్రవర్తి హాస్పిటల్‌లో ఘనంగా రేడియోలజీ దినోత్సవం

ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : వరల్డ్ రేడియో గ్రాఫీ డే సందర్భంగా హనుమకొండ వక్రవర్తి హాస్పిటల్ లో శనివారం ఉమ్మడి వరం గల్ జిల్లా రేడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్య కులు ఆరికిల్ల సుమన్ ఆధ్వర్యంలో రేడియాలజీ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చక్రవర్తి హాస్పి టల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేశారు. అనంతరము డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్లో ఒక రోగాన్ని కనుక్కోవడం అనేది చాలా ముఖ్యమని,అందులో ఈ రేడియాలజీ డిపార్ట్మెంట్ అనేది చాలా ప్రాముఖ్యతమైనదని అన్నారు. అదే విధిగా రేడియోలజీ డిపార్ట్మెంట్ లక్ష్యం ఎంతోమంది బీద ప్రజలకు సేవలు అందించడమేనని, ఈ కార్యక్రమంలో జయ రాజ్, సి హెచ్ అశోక్, ప్రతాప్, రేవంత్, గండి రాజు, గుర్రం రాకేష్, రుణాకర్, చరణ్, శివాజీ, మాదాసి తరుణ్ మొదలుకు వారు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర 23వ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరణ

ప్రజాపక్షం/ నర్సంపేట : డిసెంబర్ 10,11,12 తేదీ లలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పిడిఎ స్‌యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయా లని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ అన్నారు.శనివారంఎస్టీ బాలుర కాలేజ్ హాస్టల్ ఆవర ణలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నా యని, యుజిసి నూతన విధానాలు వలన యూనివర్సి టీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నా యన్నారు. యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదా రులు, రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారన్నారు. నూతన విద్యా విధానం 2020 కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన,అంశా లను ప్రవేశపెడుతున్నదని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ పేదలకు విద్యార్థులు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ శాతం కేటాయిస్తున్నారన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీఎంబ ర్స్మెంట్ విడుదల చేయకుండా అనేకమైన ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 18 వేల పైచిలుకు మూతపడ్డాయన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా కరువయ్యార న్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కార్యకర్తలు సుభాష్ చంద్రబోస్, రాకేష్ చింటు, భాస్కర్, చరణ్, వినయ్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్య రక్షణలో రోటరీ ముందడుగు

ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ : సమాజ ఆరోగ్య రక్షణలో భాగంగా, మహిళలలో క్యాన్సర్ అవగాహన పెంచేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వ ర్యంలో ఉచిత మహిళా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షా శిబిరం ఏర్పాటు చేయబడిందని రోటరీ క్లబ్ ప్రతినిదులు తెలి పారు. ఈ శిబిరం నవంబర్ 15 శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, ఏకశిల పార్క్, బాలసముద్రం, హనుమకొండలో నిర్వహించబడ నుంది. మంచి కోసం ఏకం చేయండి అనే నినాదంతో రోటరీ సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపడుతోంద్నారు. ఈ పరీక్షలు స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్, శ్రీచక్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హనుమకొండ వైద్యులచే నిర్వ హించబడతాయన్నారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్, మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం సమాజ ఆరోగ్యానికి మూలాధారమ న్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవడం చాలా ముఖ్యం అని, ఈ శిబిరం ద్వారా మహి ళలు తమ ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవాలని కోరుకుం టున్నాం" అన్నారు.శిబిరంలో అందించబడే సేవలు నిపు ణులైన వైద్యుల సంప్రదింపులు,క్యాన్సర్ ప్రమాదం తగ్గించే ఆరోగ్య విద్య, కౌన్సిలింగ్,స్మీర్ పరీక్ష క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్,అల్ట్రాసౌండ్ (మెడ, ఉదరం, కటి భాగం),బోన్ మినరల్ డెన్సిటీ పరీక్ష,మౌఖిక పరీక్ష ఉంటాయని, మహిళలు ఈ సదావకాశాన్ని ఉపయోగిం చుకుని తమ ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని క్లబ్ సభ్యు లకు సూచించారు.పరీక్షకు హాజరయ్యే మహిళలు ఆధార్ జిరాక్స్, వాట్సాప్ నంబర్తో శిబిర కేంద్రంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్నటువంటి ప్రెసిడెంట్ బేతి రవీందర్ రెడ్డి గంగోజుల నరేష్ (కార్యదర్శి), మిర్యాల రాజ్‌కుమార్, క్లబ్ సభ్యులు సతీష్, నరేందర్, విజయ్, నరేష్, ప్రభాకర్, వేణు, రమేష్, శ్రీను, సురేందర్, రాజి రెడ్డి, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు అధ్యక్ష కార్యదర్శులుగా రాజు, విజేందర్

ప్రజాపక్షం/జనగామ: సిఐటియు జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రాపర్తి రాజు, సుంచు విజేందర్ లుగా ఎన్నికయ్యారు. సిఐటియు జనగామ జిల్లా మహా సభ శనివారం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ రమ, పుప్పాల శ్రీకాంత్, బి మధు, యాటల సోమన్నలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరగగా అధ్యక్షులుగా రాపర్తి రాజు, కార్యదర్శిగా సుంచు విజేందర్, కోశాధికారిగా అన్నెబోయిన రాజు, ఉపాధ్యక్షులుగా చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య, పొదల నాగరాజు, సహాయ కార్య దర్శులుగా బస్వ రామచంద్రం, బూడిద ప్రశాంత్, బైర గోని అంజుమ్, ఎన్నికయ్యారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** మానవజాతి మనుగడకు పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాములు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ వినియోగంతో అనార్థాలపై అవగాహన ర్యాలీని చేపట్టారు. గ్రామ పరిసరాల్లో ప్లాస్టిక్‌ను సేకరించి ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే అనార్థాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీర్లు డాక్టర్ వాల్యానాయక్, డాక్టర్ సుజాతలతో కలిసి ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం కారణంగా వీధులు, మురుగు కాల్వలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజేందర్‌రెడ్డి, షహనాజ్‌బేగం, సోమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైలారం పల్లె దవాఖానకు కుర్చీలు, అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామ పల్లె దవాఖాన సిబ్బంది వినతి మేరకు వారికి ఇటీవల ఇచ్చిన హామీ మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 కుర్చీలు, ఒక ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల మధూకర్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## పేదల రాజ్యం కోసం వీరుల త్యాగాలు మరువరాదు

**ప్రజా పక్షం/నెక్కొండ:** పేదల రాజ్యంగం కోసం వీరులు చేసిన త్యాగాలను మరువరాదని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నర్సంపేట డివిజన్ కమిటీ నాయకుడు కత్తుల కొమురయ్య అన్నారు. శనివారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో జెండా ఆవిష్కరించిన సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ.. భారతదేశంలో కొనసాగుతున్న దోపిడీ, పీడలకు వ్యతిరేకంగా విప్లవకారులు చేసిన త్యాగాలు ప్రజలకు మార్గదర్శకమన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. అసంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతనాలు కల్పించాలన్నారు. సిపిఐఎంఎల్ మాస్లైన్ నాయకులు పాల్గొన్నారు.

## ఆగమ జ్యోతిష్య పండితులకు బిరుదులతో సన్మానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆగమ జ్యోతిష్య పండితులు దేవగిరి సంతోష్ శర్మను శైవాగమ విజ్ఞాన భాస్కర దేవగిరి శ్యామ్‌శర్మను శైవాగమ ధర్మాచరణ్ శ్రీకర బిరుదులనుకంచి కామకోటి పీఠాదీశ్వరులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి బిరుదులతో సన్మానించారు. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా కేంద్రం ఎస్ఎన్‌పి అగ్రహారంలో శ్రీగంగా పర్వత వర్ధిని సమేత శ్రీరామలింగేశ్వర స్వామి వారి శతాబ్ది మహోత్సవాలు ఈనెల 3 నుండి 7 వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి స్వయంగా పాల్గొని యోగా ఆచార్యులుగా వ్యవహరించిన ఆగమ జ్యోతిష్య పండితులను ఘనంగా సన్మానించారు.

# సంగెం మండలంలో చిరు వ్యాపారుల అభివృద్ధికి చేయూత

### ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిఫిన్ సెంటర్లు ప్రారంభం



**ప్రజాపక్షం /సంగెం :** గ్రామీణ ప్రాంతాల్లో చిరు వ్యాపారుల అభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిఫిన్ సెంటర్లను ప్రారంభించారు. సంగెం మండలంలోని సంగెం గ్రామంలో శంకర్ టిఫిన్ సెంటర్, మొండ్రాయి గ్రామంలో ఎండి సైఫుద్దీన్ టిఫిన్ సెంటర్లను ముఖ్య అతిథి ఎర్రబెల్లి వినీత్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వినీత్ రావు మాట్లాడుతూ "స్వయం ఉపాధి అంటే కేవలం ఉద్యోగం కాదు, అది ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రతి చిన్న వ్యాపారి మన గ్రామ ఆర్థిక వ్యవస్థకు బలం. గ్రామీణ స్థాయిలో చిన్న వ్యాపారులు ఎదగడం ఎంతో అవసరం" అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు సృష్టించి, పేదలకు ఆర్థికంగా అండగా నిలవడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగాబిజెపి మండల అధ్యక్షుడు దామెరుపుల చంద్రమౌళి మాట్లాడుతూ "గ్రామీణ స్థాయిలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి. పేదలకు అండగా నిలుస్తున్న ఎర్రబెల్లి వినీత్ రావు గారికి బిజెపి సంగెం మండలం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం" అన్నారు. కార్యక్రమంలో బిజెపి సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి, మాజీ ఎంపిపి కందకట్ల నరహరి, మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్ రావు, మాజీ ఎంపిటిసియాదగిరిరావు, గీసుకొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు, ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్, లాదల ప్రభాకర్, బిల్ల రమేష్, నరేష్ శర్మ, గుగులో ఆనిల్, అవనిగంటి సతీష్, జక్క చేరాలి యాదవ్, రంగరాజ్, భూక్య వెంకన్న, భూక్య మల్లేష్, బెజ్జంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు ,రూ.40,150 స్వాధీనం

### టౌన్ సబ్ ఇన్స్‌పెక్టర్ వినయ్‌కుమార్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జహీరాబాద్ పట్టణ పోలీసులు శనివారం నాడు చిన్న హైదరాబాద్ గ్రామ శివారులోని పేకాట స్థావరంపై దాడి చేసి 11 మంది వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రరూ. 40,150ల నగదు, 4 మోటర్ సైకిల్‌ను ,14 సెల్ పోన్స్ ,52 పేకాట ముక్కలను స్వాదీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు చిన్న హైదరాబాద్ గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. దీంతో జహిరాబాద్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆప్ పోలీస్ కె వినయ్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రీత్య చర్య తీసుకుంటారని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.

# ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం స్ఫూర్తిదాయకం

### ఎంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వల్లేపు ఉపేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయ సమ సమాజాన్ని ఆచరణలో నిరూపించిన రష్యన్ అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో ఎంతో ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో మతోన్మాదం యుద్ధోన్మాదం ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో వల్లేపు ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఎంసిపిఐ(యూ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవ 108వ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద పాసిజంనకు వ్యతిరేకంగా కామ్రేడ్ దామరకొండ రమేష్ అధ్యక్షతన భద్రకాళి కాలని ములుగు రోడ్డు లో ఉన్న కర్ర రాజి రెడ్డి నివాసంలో సమావేశం జరుగగా దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు నిరంకుషత్వ నియంతృత్వ పాలనలకు ప్రత్యామ్నాయంగా కార్మిక రాజ్యాన్ని స్థాపించి శ్రామికులకు అండగా నిలిచిన రష్యన్ విప్లవం ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిందని సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించే భూ పంపిణీ, కార్మిక, మహిళా హక్కులను సంపదలను అందరికీ సమానంగా దక్కేలా చేసి సమ సమాజం వైపు అడుగులు వేసి వేగుచుక్కలా నిలిచిందని అన్నారు. వివిధ ప్రాంతాలుగా విడిపోయి ఉన్న రష్యాను ఐక్యం చేసి శాంతిని నెలకొల్పి సోషలిస్టు రష్యాగా ఏర్పడి ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో ప్రపంచంలో పెరిగిపోతున్న యుద్ధోన్మాదానికి సామ్రాజ్యవాద నియతృత్వానికి మతోన్మాద దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా శ్రామికులంతా ఐక్యంగా ఎర్ర జెండా పట్టుకుని పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దేశంలోని పెట్టుబడుదారి మతోన్మాద దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా నిలబడి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే విధంగా కృషి జరగాలని ఎంసిపిఐ (యు) ప్రయత్నిస్తున్నదని, ఈక్రమంలో దారులు చీలి ఉన్న కమ్యూనిస్టులను ఒక్కటి చేసేందుకు దేశంలోని కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. వర్గ సామాజిక జమిలి పోరాటాలను ఉధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని అన్నారు. అందులో భాగంగానే ఈనెల ఏడు నుంచి 17 వరకు అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద దోపిడీ విధానాలను నిరసిస్తూ సభలు సమావేశాలు జరుపుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, జిల్లా కా ర్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, క ర్ర రాజి రెడ్డి, చీపురు ఓదయ్య,జిల్లా కమిటీ సభ్యులు , పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# 11న ధర్మదీక్ష కార్యక్రమం

### జెఎసి చైర్మన్ ప్రభు గౌడ్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** ఈ నెల తేది 11 నవంబర్ 2025 నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్ట వలసిన బిసిలకు 42 శాతం బిసిలకు ,42శాతం రిజర్వేషన్ల కోసం జరిగే ధర్మ దీక్ష కార్యక్రమంలో బిసిసంఘాల నాయకులు ,ప్రజా ప్రతినిధులు, మేదావులు, సభ్యులు పాల్గొని ధర్మదీక్ష కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా బిసి జెఎసి చైర్మన్ ప్రభు గౌడ్ కోరారు. బిసి సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ,మిగతా సభ్యులందరూ తప్పకుండా పాల్గొని ధర్మదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ రోజు చేపట్టే కార్యక్రమం 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధనకు నాంది కావాలని వెంటనే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తొందరగా బిసీ రిజర్వేషన్లను ప్రకటించి 42 శాతం ఎలక్షన్ కు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి వైస్ చైర్మన్ శ్రీదర్ ,మహేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్, గోకుల్, కృష్ణ, మీడియా ప్రతినిధి మహేష్ కుమార్, కన్వీనర్ పట్లోళ్ల మల్లిఖార్జున్ కో కన్వీనర్లు, చంద్రయ్య, స్వామి సుధాకర్ గౌడ్, గౌలిశ్వర్ ,రవీందర్ కుమ్మరి గోపాల్ మంజుల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ కాలనీలో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్

### అడ్డుకున్న స్థానికులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్ ను అశోక్ కాలనీలో పెట్టకూడదని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .అశోక్ కాలనీ ప్రాంతంలో వైన్స్ నిర్వహించకూడదని స్థానికులు, అభివృద్ధి కమిటీ అడ్డుకున్నారు.దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చింత శ్రీనివాస్, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంద కృష్ణా రెడ్డి మాట్లాడుతూ అశోక కాలనీ ఆదర్శ కాలనీ అని,తమ కాలనీలో ఇలాంటి షాపులు ఉండకూడదని,ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. మెయిన్ రోడ్డు చాలా రద్దీ ప్రాంతమని ఇక్కడ ఇక్కడ వైన్ షాప్ పెడితే ట్రాఫిక్ రీత్యా ఇబ్బందులు జరుగుతాయని,ఇక్కడ వైన్ షాప్ నిర్వహించకూడదని స్థానికులు ధర్నా నిర్వహించారని, అలాగే చుట్టుపక్కన కుటుంబాలు నివాసం ఉంటున్న ఫ్యామిలీలు ఉన్నాయని, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే ఉన్నారని, ఇక్కడ వైన్ షాప్ పెట్టడం వల్ల వారు ఇబ్బంది పడతారని అన్నారు. ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ వైన్ షాప్ నిర్వహించచడంతో ముందు ముందు చర్య తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అశోక కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బూర రాంచందర్, ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, మల్లేశం, దేవాలయ కమిటీ, కార్యదర్శు సరోత్తం రెడ్డి, కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రానికి చెందిన జిల్లెల్ల రాజు ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబానికి నవచైతన్య యూత్ అసోసిషేయన్ కమిటీ సభ్యులు 25,కిలోల బియ్యం అందజేయడంతోపాటు రూ,3000లను అందించడం జరిగింది,అలాగే జైభీమ్ యూత్ కమిటీ సభ్యులు 50 కిలోల బియ్యం అందించగా కొయ్యడ కృష్ణ తన తండ్రి కొయ్యడ మొగిలి గారి జ్ఞాపకార్థం 25 కిలోల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో నవచైతన్య యూత్ కమిటీ సభ్యులు అధ్యక్షుడు కోడూరి శ్రీకర్,ఉపఅధ్యక్షుడు సోంపెల్లి ప్రేమ్‌కుమార్,ప్రధానకార్యదర్శి అక్కల ప్రశాంత్,కోశాధి కారిగూడూరిపరమేష్,జైభీమ్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో బబ్బూరు బాలయ్య కుమారె పెళ్లి బచ్చన్నపేట ఎస్వీ గార్డెన్‌లో జరుగగా శ్రీసాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్దులు హాజరై రూ.2116 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గానుగుపహాడ్‌లో ప్రతి ఆడపిల్ల పెళ్లికి శ్రీసాయి చంద్ర ఫౌండేషన్ తరుపున రూ.2116 ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు







**ప్రజా పక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 57వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యాన్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్త రాయపర్తి కాలనీలోని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోటిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, భూక్య సమ్మయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, మందడి సుదర్శన్‌రెడ్డి, ఎండీ నయీం, పెండ్లి మహేందర్ రెడ్డి, మచ్చ రమేశ్, పుల్లంగుల యాదగిరి, ఎండీ గౌస్‌ఖాన్, ఎండీ ఉస్మాన్, కందికట్ల రాజయ్య పాల్గొన్నారు.

**వర్ధన్నపేట:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56 జన్మదిన వేడుకల సందర్భంగా వర్ధన్నపేట నియోజక వర్గ కేద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో మండల పార్టీ అధ్యకుడు ఎద్దు సత్యం అద్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి స్వీట్ మీఠాయి పంచుకుని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథాకలను అవలంబిస్తు ముందుకు పోతున ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ప్రజల గుండేల్లో స్థిరస్తాయిగా నిలిచి పోతాడని తెలిపారు. వర్ధన్న పేట నియోజక వర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీలకు అతియుతంగా ముందుకు పోతున్నాడని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో రెవంత్ స్కరార్ ప్రవేశపెట్టిన పథకాలే గెలిపిస్థాయని దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలొ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్, టౌన్ ప్రసిడెట్ మైస సురేష్, మహిళ మండల అధ్యక్షులు మరుపట్ల అరుణ, మాజీ కౌన్సికలర్ సుదీర్, మంచాల రామకృష్ణ,కత్రీయాల ఇలంద గ్రామ టేగామ చైర్మన్ లు వెంకటయ్య,మైదం బుచ్చిమల్లు, టెంపుల్ డైరెక్టర్స్ కుమారస్వామి, ఖీమా నాయక్, మార్కెట్ డైరెక్టర్ నునా నాయక్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి మాజీ కో ఆప్షన్ నంబర్ అన్వర్, మరుపట్ల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఏఎంసీ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, డైరక్టర్ అశోక్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, యాకయ్య, కుమార్, భాస్కర్, అనికుమార్, యాక సోమయ్య, భాస్కర్ నాయక్, వెంకన్న, సోమ మల్లయ్య, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, మణెమ్మ, సలీం, కిషన్ నాయక్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కొడకండ్ల:** సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ మండల కేంద్రంలోని కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ ఏ సీఎం చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ సమయపాలన పాటిస్తూ తెలంగాణ ప్రజలలో రోజురోజుకు ఆదరణ పొందుతున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య, నాయకులు రవీందర్, మధుసూధన్, యాకయ్య, యాకేష్ యాదవ్, వెంకన్న, రమేష్, శివకుమార్, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, గఫూర్, మురళి, దా మోద్, సీనియర్ నాయకులు మల్లేష్, వెంకన్న, ఎల్లయ్య, సోమశేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఉర్దూ మదర్సాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్లిం పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోశ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు ను పురస్కరించుకొని కొండాపూర్ లో కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై .ప్రభు ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, సోసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు ప్రభు ,కిషన్, నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి:** హనమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో శనివారం సిఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో సిఎం పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, గనబోయిన కొమురయ్య, పొన్నాల మురళి, గజ్జెల రమేష్, సీనియర్ నాయకులు కొడకండ్ల సుదర్శన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, చిట్కూరీ రాంచంద్రం, గట్టు ప్రభాకర్, బొల్లంపెల్లి షద్రక్, గోపాల్ రావు, మండల మహేందర్, భాస్కర్, బాష, బాబు, సతీష్, బొల్లంపెల్లి రాజు, ప్రశాంత్, నితిన్, సుశాంత్, చందు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకి:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ ప్రజా సంఘాల నాయకులుపాల్గొన్నారు.








## అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూం పంపిణీ చేయాలని ర్యాలీ

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని గోపాలగిరికి వెళ్లే రోడ్డు మార్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూం గృహాలు పంపిణీ చేయాలని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ, రాస్తా రోకో చేపట్టారు. శనివారం సిపిఎం పార్టీ




తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలతో కలిసి విశ్రాంతి భవనం నుంచి బస్టాండ్ సర్కిల్ మీదుగా గాంధీ సెంటర్ వరకు వెళ్లి రాస్తారోకో నిర్వహించి గోపాలగిరి రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎంపార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండి. యాకూబ్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేద మహిళలు చేస్తున్న పోరాటాలు అధికారులకు, ఎమ్మెల్యేకు స్పం దించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిచో ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాలను చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ స భ్యులు డొనక దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.అమీర్, సిపిఎం పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, పుష్ప, నిరుపేద మహిళ లు పాల్గొన్నారు.

## బెదిరింపులకు గురి చేసిన ఎస్‌పికె సాగర్‌పై చర్యలు తీసుకోవాలి

### అధికారులు మాకు న్యాయం చేయాలి

### బాధితులు తోటపల్లి రాజబాబు, సత్యనారాయనల స్పష్టీకరణ

**ప్రజాపక్షం/భూపాలపల్లి ;**భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అన్ని అనుమతులతో భవనాన్ని నిర్మస్తున్నా బెదిరింపులకు గురి చేస్తూ తమవద్ద ఆరు లక్షల నగదు డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్పికే సాగర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భవన యజమానులు తోటపల్లి రాజబాబు,సత్యనారాయణ డిమాండ్ చేసారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో బట్టల వ్యాపారం చేస్తూ పైసా పైసా కూడబెట్టుకుని ఈ మధ్యకాలంలో జిల్లా కేంద్రంలో స్థలం కొనుక్కుని మున్సిపాలిటీ పర్మిషన్‌తో పాటు అన్ని అర్హతలతో భవనాన్ని నిర్మించి ఆసుపత్రికి కిరాయకు ఇవ్వడం జరిగిందని అన్నారు.అన్ని అనుమతులు ఉన్నా ఎస్పికే సాగర్ అనే వ్యక్తి మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు.హాస్పిటల్ నియమ నిబంధనలకు విరుద్ధంగా భవనాన్నినిర్మించారని కోర్టులో కేసు వేసాడని,అంతే కాకుండా జిల్లా కలెక్టర్, వైద్యశాఖ,మున్పిలిటీ అధికారులకు ఫిర్యాదు చేసాడని తెలిపారు.ఈక్రమంలో ఎస్పికే సాగర్ మధ్యవర్తుల ప్రమేయంతో ఆరు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసాడని అన్నారు.గత నెలలో పెద్ద మనుసుల సమక్షంలో రెండు లక్షలు ఇచ్చామని,మరలా నాలుగు లక్షలు ఇవ్వాలని డామాండ్ చేసుప్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు.పదే పదే డబ్బుల కోసం వేధించడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ సమస్యపై ఏ రాజకీయ నాయకులు,అధికారులు,ప్రముఖులకు ఏ ఇతర వ్యక్తులకు సంబంధం లేదని స్పష్టం చేసారు.బ్యాంకులలో రుణాలు తీసుకుని భవనాన్ని నిర్మించుకున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ఆవరణలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మంత్ర శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. శ్రీజగత్ మహా మునీశ్వర స్వామి ఆలయ పీఠాధిపతులు శ్రీ బసత్తుల రాజమౌళీశ్వర స్వామి పర్యవేక్షణలో అర్చక బృందం వేద మంత్రోచ్చరణల మధ్య సుప్రభాతం, విశ్వకర్మ ఉపనిషత్ పారాయణం, గోపూజ పంచ వల్లవ తోరణాలంకరణ, గణపతి పూజ, పుణ్యావచనం, దీక్ష కంకణ ధారణ, యజ్ఞోపవీత ధారణ, అంకురార్పణ, విశ్వజ్యోతి ప్రజ్వలన, పంచ బ్రహ్మ, మరి చాయని నవబ్రహ్మ, యోగిని, ఏకాశిత వాస్తు క్షేత్రపాలిత, సర్వతోభద్రాద్రి మంట పారాధన, అగ్ని ప్రతిష్ట, తీర్థగోష్టి, సాయంత్ర పంచామృతిభివాసం, పంచవర్ణ పూజ, యంత్రపూజ, అష్టోత్తర ద్వశాక్షర మంత్ర హవనం, బలిహరణ కార్యక్రమాలను నిర్వహించారు. మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చిట్టోజు రజిత శ్రీనివాస్ దంపతులు నిర్వహించి మహానదానాన్ని చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకార రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురాచారితో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ఘనంగా అద్వానీ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ శాఖ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్బంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ అధ్యక్షుడు జీడిమల్లేష్‌లు మాట్లాడుతూ అద్వానీ బిజెపికి చేసిన సేవలను కొనియాడారు. ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్, గర్రెపల్లి నిరూపారాణి, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవి కుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ, దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్, మైస భాగ్య, ఆకుల పోచయ్య, ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్, సిరియాల విజయ్, సుర రమేష్, మహ్మద్ లల్లు, చిలువేరు రాజు తదితరులున్నారు.

## గ్రామ దేవతల ప్రతిష్టాపన పూజలు ప్రారంభం

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి గ్రామ దేవతల విగ్రహా ప్రతిష్టాపన పూజలు శనివారం ప్రారంభమయ్యాయి. పూజారి రాంపెల్లి మురళీధరశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పూజలను ప్రారంభించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అంతర్గాంపాలకుర్తి మీడియా కోఆర్డినేటర్ గాదె సుధాకర్, స్రవంతి దంపతులు నవగ్రహాల పూజ, ఛండీయాగం పూజల్లో పాల్గొన్నారు. ఈనెల 10న గ్రామ దేవతల విగ్రహా ప్రాతిష్టాపన, 12న పోచమ్మ బోనాలు, కొలుపు కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఆకెనపల్లి గ్రామంతోపాటు సమీప గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పూజల్లో పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం...

### రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ రజిని,డిసిఒ నరసింహాచారి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**క్రీడలలో గెలుపు ఓటములు సహజమని,క్రీడా పోటీలను స్పోర్టివ్‌గా తీసుకోవాలని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ రజిని అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుంలో జరుగుతున్న 11వ జోన్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరైనారు. ఈ సందర్బంగా విద్యార్థులు ఆడుతున్న ఆటలను పరిశీలించి అనంతరం ఆయా క్రీడలలో గెలుపోందిన విద్యార్థులకు డిసిఒ నరసింహాచారితో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు క్రీడలు చాలా చక్కగా నిర్వహించారని,ఏర్పాట్లు చాలా బాగున్నాయని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. చాలా చక్కగా క్రీడా పోటీలలో పాల్గోన్న విద్యార్థులు పరీఓల సమయం ఆసన్నమైనదని అంతే చక్కగా చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపొందడానికి ఏ విధంగా కృషి చేశారో,చదువులో ముందుండడానికి అదే విధంగా కృషి చేయాలని సూచించారు. క్రీడా పోటీలలో పాల్గోన్న విద్యార్థులకు క్రమశిక్షణ బాగుంటుదని,గురుకులాలలో విద్యార్థినాలను క్రమశిక్షణతో క్రీడా పోటీలలో పాల్గోనడానికి కృషి చేసిన పిఇటి మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. మూడు రోజులపాటు కామారెడ్డి,సిద్దిపేట జోన్ లెవల్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో 15గురుకుల కళాశాల నుండి 12 75మంది విద్యార్థులు,30 మంది పిఇటీలు, 60మ ంది ఎస్కార్ట్ టీచర్స్ పాల్గోన్నట్లు నిర్వాహకులు తెలిపా రు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి,ఉపాధ్యాయులు నిర్మ ల,మీరా ,ఇంచార్జ్ వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కుప్పదగ్ధం,సుమారు 20 లక్షల ఆస్తినష్టం

### పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధిత రైతు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అనుమానస్పదంగా పత్తి కుప్ప దగ్దేమైన సంఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శనివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకరా వివరాలు ఇలా వున్నాయి. బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన బండి రమేశ్ సుమారు 30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగుచేశారు. పొలం వద్ద ఏరిన పత్తిని ఎప్పటికప్పుడు ఇంటి ఆవరణలో వెనుక గల ఖాళీ స్థలంలో నిల్వ చేస్తున్నారు. శనివారం బండి రమేశ్ కుటుంబ సభ్యులు ఇంటి వద్ద లేని లేని సమయంలో పత్తి కుప్పకు నిప్పంటుకుంది. చుట్టు ప్రక్కల వారు గమనించి రమేశ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న రైతు, రైతుకుటుంబ సభ్యులు ఫైర్‌స్టేషన్‌కు, పోలీసులకు సమాచారం అందించి మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నం చేశారు. అయినప్పటికి మంటలు అదుపులోకి రాలేదు. కొద్ది సేపటి తర్వాత ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పుతూ అదుపులోకి తీసుకొచ్చారు. బాధిత రైతు రమేశ్ ఫిర్యాదు మేరకు అనుమాన స్పదంగా పత్తి కుప్ప దగ్ధంగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేస్తున్నారు. ప్రమాద వశాత్తు జరిగిందా ?లైదా ఏవరైన దగ్ధం చేశారా అనే కోణంలో సైతం దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం ఆరుగాలం కష్టపడి పండించిన సు మారు 3వందల నుండి 4వందల క్వింటళ్ల పత్తి పంట అగ్నికి దగ్ధమైందని , సుమారు 20 లక్షల నష్టం వాటిల్లిందని రైతుబోరున విలపించారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు బండి రమేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

## జార్ఖండ్‌పై అద్భుతమైన 'షోకేస్ డే' బిర్లా ఓపెన్ మైండ్స్ విద్యార్థులు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషన్ స్కూల్ కరీంనగర్ విధ్యార్థులు జార్ఖండ్ రాష్ట్రంపై ఒక అద్భుతమైన 'షోకేస్ డే'ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు జార్ఖండ్ రాష్ట్రపు సంస్కృతి, గిరిజన జీవనం, ప్రసిద్ద వ్యక్తులు, ఆహార పధార్థాలు, మిఠాయిలు, దేవాలయాలు, కోటలు, జలపాతాలు, అరణ్యాలు, అరణ్య సంపద వంటి అంశాలను సృజనాత్మకంగా ప్రదర్శించారు. విధ్యార్థులు తల్లిదండ్రులో చురుకైన సంభాషణ జరిపి తమ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇది విధ్యార్థులకు, తల్లిదండ్రులకు ఒక పాఠ్యానుభవాత్మక నేర్చుకోవు వేదికగా నిలిచింది. కార్యక్రమంలో చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ బబితా విశ్వనాథన్‌లు పాల్గొని విధ్యార్థులు, తల్లిదండ్రులతో ఆత్మీయంగా సంభాషించి విధ్యార్థుల కృషిని ప్రశంసించారు. వారు ఇటువంటి ప్రాజెక్టులు విధ్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధికి, సృజనాత్మక ఆలోచనల పెంపుకు దోహదపడతాయని పేర్కొంటూ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు.

## వాగేశ్వరి అధ్యాపకుడికి రెండు బంగారు పతకాలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**శాతవాహన విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవంలో వాగేశ్వరి డిగ్రీ పిజి కళాశాల తెలుగు అధ్యాపకుడు కుందేటి సత్యనారాయణ విశిష్ట ప్రతిభను ప్రదర్శిస్తూ రెండు బంగారు పతకాలు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, విశ్వ విద్యాలయ ఉపకులపతి, ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారని కళాశాల చైర్మన్ బివిఆర్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా అధ్యాపకుడిని అభినందిస్తూ యూనివర్సిటీ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించడం సత్యనారాయణ ప్రతిభ, శ్రమ, క్రమశిక్షణ, విద్యపట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమన్నారు. కళాశాల జాయింట్ సెక్రటరీ డా.రత్నగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సతీష్‌గౌడ్, లింగమూర్తి, వైస్ ప్రిన్సిపల్, చైతన్య, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, రమణాచారి, ప్రసాద్‌లు ఆయనను అభినందించారు.

## గుండెపోటుతో మడిపల్లి మాజీ సర్పంచ్ మృతి

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వజ్ర కృష్ణమూర్తి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందగా బౌతిక కాయానికి మాజీ జడ్పిటిసి డా.శ్రీరామ్ శ్యామ్, మాజీ సర్పంచ్ ఎర్రం రాజు, సురేందర్ రాజు, కృష్ణమూర్తి బౌతిక కాయానికి పూలమాతో నివాళులర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కృష్ణమూర్తి సర్పంచ్‌గా ఉన్న సమయంలో అందరితో కలవడిగా ఉంటూ గ్రామ సమస్యలను తీర్చడంలో అనేక కృషి చేశారని గుర్తు చేశారు. అందరితో సోదరభావంగా ఉండేరని పేర్కొన్నారు. కృష్ణమూర్తి అకాల మరణం చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సదానందం, కుమార్, అశోక్, వెంకటేష్ ఉన్నారు.

## కరాటే శిక్షణతో శారీరక, మానసిక వికాసం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రస్తుత డిజిటల్ యుగంలో యువత ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌కే బానిస అవుతున్నారని తద్వారా శారీరక, మానసిక కుంగుబాటు, ఒత్తిడికి గురై లక్ష్య సాధనలో వెనకబడ్తున్నారని, రోజువారీ కొంత సమయం కరాటే శిక్షణ పొందడం ద్వారా శారీరక, మానసిక వికాసం పెంపొందడంతోపాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ ఆలవడ్తుందని రామగుండం ఎస్.ఐ. సంధ్యరాణి అన్నారు. శనివారం రామగుండం పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్పార్క్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్టుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ స్థానిక వ్యవస్థాపకుడు, సీనియర్ శిక్షకుడు ఎండి.మునీర్‌ఆలీ, శిక్షకుడు ఎండి.సాజిద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు బెల్ట్ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యం, ప్రతిభ ఆధారంగా వారిని ఎంపిక చేశారు. విద్యార్థులకు ఎస్.ఐ. సంధ్యారాణి బెల్టులు, ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్, గోదావరిఖని ప్రాంత సీనియర్ శిక్షకులు ఆర్.కోటేశ్వర్లు, జి.నారాయణలతోపాటు పలు జిల్లాల నుంచి కరాటే శిక్షకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు నామాలు చేసి ఓట్లు అడగాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓట్లు అడగాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం రోజునజూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్‌పేట్ డివిజన్ పరిధిలో సూర్యనగర్ లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కు మద్దతుగా ఓటు కోరుతూ ప్రజలను కలిసి ప్రతి ఓటరు కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. ఎన్నికల



ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. 6 గ్యారంటీలు కూడా కేవలం మోసపూరిత వాగ్దానాలుగా చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ మళ్లీ ఓటు అడిగి జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.వారు చేసిన మోసానికి ప్రతి ఓటరు ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ఓటుతో చెప్పాలని, జూబ్లీహిల్స్ ప్రజలు నిజాయితీగా నిలబడిన కేసీఆర్ బహుమతిగా, మాగంటి సునీతను ఘన విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు.వారి వెంట స్థానిక నాయకులు తో పాటు పెద్దపల్లి నియోజకవర్గ నాయకుడు మోబిన్, మోకీం, పూదర్ చంద్రశేఖర్, కార్తీక్, సయ్యద్ జావేద్, డాక్టర్అజీజ్, ముత్యం లక్ష్మణ్,ఆదిల్ బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అధిక పరీక్ష రుసుము వసూలు చేయవద్దు!



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం మండలం గోదావరిఖని ప్రాంతంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ణయించిన పదో తరగతి పరీక్ష రుసుము కన్న అదనంగా వేయి రూపాయల నుంచి పదిహేను వందల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని, అటి పాఠశాలలను గుర్తించి అనుమతులు రద్దు చేయాలని పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరుతున్నట్లు ఎ.ఐ.ఎస్.బి. జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచందర్ కోరారు. అధికారులు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఏ పాఠశాల యాజమాన్యమైన అధిక ఫీజు రుసుముకై విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా కొన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్నారని, కనీస విద్యా అర్హత లేనివారితో బోధనలు చేయిస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## 'జూబ్లీహిల్స్' ప్రచారంలో రామగుండం బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రామగుండం నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ప్రచారం చేపట్టారు. రహమత్‌నగర్ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో సునీతను గెలిపిస్తే నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కృష్ణవేణి, బొడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, దాసరి బాలరాజు, బుర్రి వెంకటేష్, ఆకుల రాజారామ్, సంధ్యారెడ్డి, గుర్రం పద్మ, విజయలు పాల్గొన్నారు.

## సమానత్వ సమాజ స్థాపనకై పోరాడుదాం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** జార్జిరెడ్డి పిడిఎస్‌యు మొదటి ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా కరీంనగర్‌లో జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడిన జార్జిరెడ్డి ఆశయసాధనకు విధ్యార్థులు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలో భూస్వామ్య, పెత్తందారీ భావజాలానికి వ్యతిరేకంగా విధ్యార్థులను ఏకం చేసి అనేక ఉద్యమాలు చేసిన అరుణతార జార్జిరెడ్డి అని పేర్కొన్నారు. గత సంవత్సరంలో ఆవిర్భవించిన జార్జిరెడ్డి పిడిఎస్‌యు ఎన్నో ఆటుపోట్లతో విధ్యార్థులను ఏకం చేసి విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించిందన్నారు. విధ్యార్థి ఉద్యమాలు చేయడంలో జార్జిరెడ్డి పిడిఎస్‌యు ముందుంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పేద విధ్యార్థులకు దూరం చేసే కుట్ర పన్నుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యలో కాషాయీకరణ జోడించి మత విద్వేషాలను సృష్టిస్తోందన్నారు. యూనివర్సిటీ సమస్యలను గాలికి వదిలేసి పేద విధ్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలు చేస్తోందన్నారు. ఈ సమస్యలపై విధ్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు తరుణ్, శ్రీనివాస్, జగన్, రాజేష్, సురేందర్, మహేందర్, రాకేష్, సందీప్, సిద్దార్థ, నవీన్, సతీష్, రంజిత్ రాములు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ముత్తారం :** కరీంనగర్ లో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్, 2025లో పోటీలలో మోడల్ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి బెస్ట్ టీమ్ కప్ సాధించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని దర్యాపూర్ మోడల్ పాఠశాల, కళాశాల చెందిన విద్యార్థులు కరీంనగర్‌లో నిర్వహించిన "ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ – 2025" లో అద్భుత విజయాన్ని సాధించి బెస్ట్ టీమ్ కప్ గెలుచుకున్నారు.ఈ పోటీల్లో కటా విభాగం లో పాల్గొన్న 32 మంది విద్యార్థులందరూ పతక విజేతలుగా నిలిచారు.మొత్తం 7 బంగారు, 8 వెండి, 17 రాగి పతకాలు సాధించి తమ ప్రతిభ, క్రమశిక్షణ, కృషిని ప్రతిబింబించారు.ఈ విజయంతో పాఠశాలకి జాతీయ స్థాయిలో గౌరవం లభించింది.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విజేతలందరినీ అభినందిస్తూ,ఈ ఘన విజయానికి కరాటే ట్రైనర్ శివాని కఠిన శిక్షణ, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ప్రధాన కారణమని పేర్కొన్నారు. విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించడం పట్ల మండల విద్యాధికారి హరిప్రసాద్, ప్రిన్సిపాల్ సంతోష్ కేసరి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని పాఠశాల మరింత గౌరవం పొందుతుందని అన్నారు.

## రాజయ్య చూపు సజీవం



**ప్రజాపక్షం/రామగిరి:** కల్వచర్ల గ్రామానికి చెందిన వుదురుకోట రాజయ్య చనిపోగా, ఆయన కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. రాజయ్య నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి,లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి సమాచారం ఇచ్చిన వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి సమన్వయంతో టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, అధ్యక్షులు మేకల మారుతి ,సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వుదురుకోట రాజయ్య కుటుంబం చేసిన నేత్రదానం గొప్ప సేవ. మనిషి ఈ లోకాన్ని విడిచిపోయినా, తన చూపుతో ఇంకొకరి జీవితంలో వెలుగు నింపడం చాలా మానవతా విలువలతో కూడిన నిర్ణయం తీసుకొని అందరికీ ఆదర్శం నిలిచారు ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సంధర్భంగా పట్టణ, మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా, పిసిసి అధ్యక్షుడిగా సేవలందిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారకుడని, ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి విశేష కృషి చేస్తూ పేద ప్రజల కలను సాకారం చేస్తున్నారని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని పరిసరామారావు, పిసిసి ఎగ్జిగ్యూటివ్ మెంబర్ సాయిని రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ ఔడ్, తోట స్వప్న, పవన్ రాజు, పాతకాల అనిల్, ఎండి సలీం, అశోక్, పొనగంటి రవి, దేశిని శ్రీనివాస్, కుతాడు తిరుపతి, మిడిదొడ్డి శంకర్, తిరుపతి, శ్రీనివాస్, మురళి, ప్రవీణ్, దొడ్డె శ్రీకాంత్, ప్రణయ్, కమలాకర్, వాసాల సుధీర్, సాగర్, పాతకాల ప్రవీణ్‌లున్నారు.

### వేములవాడ టౌన్‌లో

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ముఖ్యమంత్రి పై శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, చిలుక రమేష్, కోయిలకరి మస్తాన్, వంగల శ్రీనివాస్, అన్నారపు శ్రీనివాస్, ఫిర్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు

### చొప్పదండిలో

**ప్రజాపక్షం/చొప్పదండి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 57వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు ఆద్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు వొళ్లాల కృష్ణహరి, మునిగాల చందు, గుర్రం రమేష్‌గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, ముద్దసాని రంగన్న, మావురపు రాములు, నెరుమాట్ల మల్లేశం, కళ్లెం రవీందర్, బీర్ల ఐలయ్య, చిల్ల ఐలయ్య, మారు తిరుపతిరెడ్డి, దూస కైలాషపతి, నూనె చందు, యువజన కాంగ్రెస్ నల్లాల అఖిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, గ్రామ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్, గడమల్ల గంగారం, జడి రాజు, మారం శ్రీనివాస్, ఒరుగుల శేఖర్, కనుమల్ల రాజశేఖర్, ఆకుల సురేష్, కొట్టె చంద్రయ్య, బొడిగె తిరుపతి, పాలూరి ప్రసాద్, పల్లపు కుమార్, శేఖర్, నెల్లి సంతోష్, సంబోజి సునీల్, చాంద్ పాషా, పెద్ది శ్రీనివాస్, ఎండి రజాక్, జహంగీర్, ఎలుగు రాజేందర్, గుర్రం రాజేందర్, బండారి అఖిల్, నాయకులున్నారు.

### ధర్మపురిలో

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో శనివారం కాంగ్రేస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు సంగనబట్ల దినేష్,వేముల రాజేశ్,పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేశ్ తదితరులు ప్రధానాలయం శ్రీ యోగనంద లక్ష్మి నృసింహ దేవాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరిట అర్చనలు ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో స్థానిక నందీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.